


8 పేజీలు

# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# మెదక్

శుక్రవారం | 24 నవంబర్ 2023 | www.navatelangana.com

## మతకల్లోలాలతో..
# పబ్బం గడుపుతున్న బీజేపీ

- ప్రజలు బీజేపీని దేశం నుంచి తరిమే రోజులు దగ్గరపడ్డాయి
- జహీరాబాద్ ఎన్నికల ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-జహీరాబాద్

మత కల్లోలాలను సృష్టిస్తూ బీజేపీ పబ్బం గడుపుతోందని.. ప్రజలు ఆ పార్టీని దేశం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని సీఎం కేసీఆర్ అన్నారు. తాను బతికున్నంత కాలం తెలంగాణలో సెక్యులర్ పాలనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. తనకు హిందూ ముస్లింలు రెండు కండ్లలాంటి వారు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. మత విద్వేషా లను రెచ్చగొడుతూ బీజేపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నా రు. ప్రజలు దాన్ని గ్రహించి.. మతతత్వ పార్టీని దేశం నుంచి తరిమి కొట్టాలన్నారు. తనకు హిందూ, ముస్లింలు రెండు కండ్లలాంటి వారు అని.. అందుకే అన్ని వర్గాల వారిని సమాన ధృక్పతంతో అభివృద్ధి చేసి నేడు దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపామన్నారు. అనంతరం జహీరాబాద్ గురించి

మిగతా 2లో..



### సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్క్

- టాన్‌చెరు ఐటీ హబ్ కాబోతోంది
- పరిశ్రమలకు సరిపడ విద్యుత్
- కాలుష్యం తగ్గించడానికి ట్రీట్మెంట్ ప్లాట్ల ఏర్పాటు

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాబోయే ఐదేళ్ల భవిష్యత్ ప్రజల చేతుల్లో ఉందని, ఇతర పార్టీల చరిత్ర ఏమిటో తెలుసుకొని అభివృద్ధి చేసిందెవరో ఆలోచించి ఓటేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం పటాన్‌చెరు ఎస్ఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. రాయేదో..రత్నమేదో తెలుసుకుని ఓటేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశం అథోగతి పాలైందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం

మిగతా 2లో..



## కేసీఆర్ దోచుకున్నదంతా
# కక్కిస్తా

- భూ బకాసూరుడు సీఎం కేసీఆర్
- చెర్లపల్లి జైల్‌లో కేసీఆర్‌కు ఇల్లు కట్టిస్తా
- మామ, అల్లుళ్లు కలిసి దుబ్బాకను దోచుకుండ్రు
- నీతి నిజాయితీకి మారుపేరు చెరుకు ముత్యంరెడ్డి
- దుబ్బాకకు పట్టిన శని సీఎం కేసీఆర్ కుటుంబమే
- అమెరికాలో బాత్రూమ్‌లు కడిగే వ్యక్తిని తెచ్చి మంత్రిని చేసిండు
- వచ్చే నెల నుంచి కేసీఆర్‌కు పించన్ ఇస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ దుబ్బాక/దుబ్బాక రూరల్

కేసీఆర్ బక్కోడు కాదు.. బకాసూరు డు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్‌ను చెర్లపల్లి జైలుకు పంపిస్తాం. అందులోనే కేసీఆర్‌కు డబుల్ బెడ్ రూం ఇట్టు కట్టిస్తాం. 10 ఏళ్లలో సీఎం కేసీఆర్ అవినీతి అక్రమాలతో సంపాదించు కున్న వెయ్యి కోట్ల రూపాయలను జైల్‌లో వేసి కక్కిస్తాం' అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాకలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసి విజయభేరి సభకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. చర్లపల్లి జైల్‌లో కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులకు చోటు ఉంటుందని జోస్యం చెప్పారు. దుబ్బాక అభివద్ధి పథంపై నడవాలంటే ఈ నెల 30న కాంగ్రెస్

మిగతా 2లో..

# వేటు పడింది..

### ఇద్దరు వీఓఏలు, వార్డెన్ సస్పెన్షన్

నవతెలంగాణ - మెదక్



ఎన్నికల నియమాళిని ఉల్లంఘించిన వార్డెన్ సహా ఇద్దరు వీఓఏలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా గురువారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో పని చేయాలన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన వీఏఓ ఏ.పద్మ, హవెలిఘనపుర్ మండలం నాగాపూర్ వీఓఏ యాదగిరిలను విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏ. పద్మ భర్త ఏ. స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ నందు చేరిన ఫోటోను సీ-విజిల్ లో ఆప్ లో ఏపీఎం కు పిర్యాదు అందినట్లు తెలిపారు. ఆ పిర్యాదును, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల సమక్షంలో విచారించినట్లు తెలిపారు. ఆధారాలు పరిశీలించగా నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలిందని, అందుకే ఆమెను విధులు నుంచి తొలగించడం

మిగతా 2లో..

### సంక్షేమం కోసం..
## సీపీఐ(ఎం)ను గెలిపించండి

ఆ పార్టీ అభ్యర్థి మల్లికార్జున్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా, కార్మిక సంక్షేమ కోసం సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఇంద్రేశం, పెద్ద కంజర్లా, చిన్న కంజర్లలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గం దేశంలోనే పేరుగాంచిన పారిశ్రామిక ప్రాంతంగా ఉన్నదన్నారు. ఇక్కడ లక్షలాదిమంది కార్మికులు ఉన్నారని, ఎన్నికల సందర్భంగా పాలక పార్టీలు కార్మికుల కోసం హామీలు ఇవ్వడం తప్పా.. చేసిందేమీ

మిగతా 2లో..



## ఓటు వజ్రాయుధం

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్

నవతెలంగాణ హవేలీఘనపూర్

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా జిల్లా వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్ గురువారం హవేలీఘనపూర్ మండలంలోని పోచమ్మరాల్ గ్రామంలో ఓటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అందరికి సమానమైన ఓటు హక్కు ప్రజలకు రాజ్యంగం కల్పించిందని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలు పారదర్శకంగా జరగాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఏదైనా ఫిర్యాదులుంటే నేరుగా

మిగతా 2లో..



## పర్మిట్ రూంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కంది

మద్యం పర్మిట్ రూంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండంలోని కాసిపూర్ గ్రామానికి చెందిన రవి(35) మండల కేంద్రంలోని ఓ మద్యం దుకాణం పర్మిట్ రూంలో గురువారం మద్యం సేవిస్తున్నాడు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఓ కుమారుడు ఉన్నారు. కాగా మృతుడు మద్యం సేవిస్తుండగా.. గుండెపోటు వచ్చినట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. మండల కేంద్రంలోని మద్యం దుకాణాల్లో ఉదయం నుంచి మధ్యరాత్రి వరకు మద్యం విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఓటు వజ్రాయుధం

**(మొదటి పేజీ తరువాయి)**

తనను సంప్రదించాలన్నారు. మహిళలకు సీవిజిల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఎవరైనా డబ్బు, మద్యం, ఏదైనా ప్రలోభాలు చేస్తే సీవిజిలయాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా వుంటాయన్నారు. 1950 టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా వినియోగించి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ఎన్నికల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మరోసారి దీవించండి

**నవ తెలంగాణ- గజ్వేల్**

గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ను మరోసారి దీవించాలని గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యాం మహేందర్ కోరారు. గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, సర్పంచి బాబు రెడ్డి, ఎంపీటీసీ లడ్డు, మాజీ సర్పంచి బాలమని, పార్టీ సీనియర్ నాయకులు బురాన్, నర్సింలు, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలతో భారీ సాయిబాబా చిత్రం

**నవ తెలంగాణ -గజ్వేల్**

పుట్టపర్తి సాయిబాబా వారి 98వ జయంతిని పురస్కరించుకుని నవధాన్యాలను ఉపయోగించి 10అడుగుల భారీ సాయిబాబా చిత్రాన్ని 3 రోజులు శ్రమించి అత్యద్భుతంగా చిత్రించి సాయిబాబా మందిరంలో రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆవిష్కరించారు. నానాలు, అవాలు, బియ్యం, చమ్కీలు, సునేరుతో చిత్రించానని తెలిపారు.

## గజ్వేల్‌లక్ష కారు వైపే వృద్ధుల చూపు

**నవతెలంగాణ జగదేవపూర్**

గజ్వేల్ లో కేసీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. గురువారం మండల రైతు ప్రధాన కార్యదర్శి ఆలేటి లోలాకర్ రెడ్డి ప్రచారం చేశారు. వృద్ధులకు కరపత్రాలను చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. అన్ని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు ప్రచారం పూర్తి స్థాయిలో చేయాలన్నారు

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి కృషి

**నవ తెలంగాణ- గజ్వేల్**

భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మద్దతు తెలుపుతూ భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ ముఖ్యమంత్రి కేసీఆర్ కారు గుర్తుకే అని నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతుని తెలిపారు.

## సీఎంపై రైతు నాయకుల ఆగ్రహం

**నవతెలంగాణ -జహీరాబాద్**



ముఖ్యమంత్రి కేసీఆర్ జహీరాబాద్ పర్యటన చెరకు రైతులకు ఆగ్రహాన్ని కలిగించింది. గురువారం జరిగిన సభలో చెరకు రైతులకు ఏదైనా తీపి కబురు అందుతుందని ఆశించినప్పటికీ.. రైతులకు, కర్మాగార కార్మికులకు భంగపాటే కలిగింది. జహీరాబాద్‌కు గుండెకాయ అయిన చక్కెర కర్మాగారంపై కనీసం సీఎం కేసీఆర్ మాట్లాడకపోవడాన్ని రైతు నాయకులు ఖండించారు. ఈ మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఏడాకులపల్లి రిజర్వాయర్ కట్టించిన సీఎం కేసీఆర్‌కు ఇక్కడ రైతులు పండించే చెరకు పంటపై అవగాహన లేదనుకోవడం అమాయకత్వమే అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే మాణిక్యరావు కూడా ముఖ్యమంత్రికి అభ్యర్థించిన అంశాల్లో చెరకు రైతుల ప్రస్తావన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. సంగమేశ్వర బసవేశ్వర గుర్చి మాట్లాడిన కేసీఆర్.. చెరకు ఫ్యాక్టరీ ప్రారంభం గుర్చి ఎందుకు మాట్లాడలేదన్నారు. స్థానిక యువత ఉపాధి అంశాల గుర్చి ప్రస్తావనే లేదని.. నిమ్జ్ భూనిర్వాసితుల పరిహారం గుర్చి చర్చనే లేదన్నారు. ప్రభుత్వ ఐటీఐ స్థాపన ప్రస్తావనే లేదని.. ఇది పూర్తిగా స్థానిక నేతల బలహీన నాయకత్వమంటూ దుయ్యబట్టారు. త్వరలోనే రైతులతో, కార్మికులతో, మేధావులతో, వివిధ సంఘాల నాయకులతో, నిరుద్యోగులతో, అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు నాయకులు ఢిల్లీ వసంత్, కొండల్ రెడ్డి, ఎంజి రాములు, కార్మిక నేతలు జగదీష్, రత్నం, పండల్ జ్యోతి, అశోక్ పటేల్, విశ్వనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మత కల్లోలాలతో.. పబ్బం గడుపుతున్న బీజేపీ

**(మొదటి పేజీ తరువాయి)**

మాట్లాడుతూ.. మాజీమంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ సేవలు ఎన్నలేనివని కొనియాడారు. ఆయన తనకు కుటుంబ మిత్రుడని.. అందుకే అతని కుమారుడిని ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించామన్నారు. ఇప్పటికే జహీరాబాద్‌ను అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూ.12 వేల కోట్లతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ చేసిన కుట్రలను భగ్నం చేసి..

కొనుగోలుకు కోసం వచ్చిన వారిని జైలులోకి నెట్టిన ఘనత బీఆర్ఎస్‌ది అన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని చాలామందికి కర్ణాటక నుంచి బంధుత్వాలు ఉంటాయి కనుక.. అక్కడి పాలనకు, ఇక్కడి పాలనకు బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారింజ ప్రాజెక్టును అభివృద్ధి చేసి సాగుకు నీరు అందించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు జహీరాబాద్ ప్రజల ఆత్మ గౌరవ పరీక్ష లాంటివని ఆచితూచి ఓటు వేయాలన్నారు. జహీరాబాద్‌కు సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావును మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, ఎన్నికల అబ్జర్వర్ దేవి ప్రసాద్, నాయకులు అరుణ మోహన్ రెడ్డి, స్వప్న భాస్కర్, మహమ్మద్ మూవీస్ ,తాజుద్దీన్, రామకృష్ణారెడ్డి, షేక్ ఫరీద్ ,మహల్ శుభాష్, అల్లాడి నర్సింలు, ముత్యాల లావణ్య చందు, సరస్వతి రెడ్డి, మాణిక్యమ్మ, మంజుల వెంకట్, శ్రీకాంత్ రెడ్డి, సుభాష్ రెడ్డి ,రవీందర్, విజయ్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దోచుకుందంతా కక్కిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

పార్టీకి ఓటు వేసి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని 25 వేల మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. దుబ్బాక అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ ఏర్పాటు వరకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ ప్రాంతం నుంచి వచ్చిన నాయకులు మాజీమంత్రి దివంగత చెరకుముత్యంరెడ్డి దుబ్బాక గడ్డ కోసం ఎంతో కష్టం చేశారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే దుబ్బాకకు రావాల్సిన నిధులు సిద్దిపేటకు తీసుకువెళ్తున్నప్పుడు ముత్యంరెడ్డి హయాంలోనే తిరిగి దుబ్బాకకు నిధులు సమకూర్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తామంటే తాము చేశామని చెప్పుకుంటూ నేడు దుబ్బాక ప్రజల ఓట్ల కోసం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలలో కేసీఆర్‌ను బొంద పెడితే నాలుగు వేల పింఛన్ ఇస్తామన్నారు. 10 ఏళ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌజ్ పంజాగుట్టలో 15 వందల ఇళ్ల కట్టుకున్నాడని ఆరోపించారు. రూ.వెయ్యి కోట్లు అక్రమంగా సంపాదించుకున్న కేసీఆర్ చిట్టాలు తమ దగ్గరున్నాయని అన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి ముత్యం రెడ్డి ని ఆదర్శంగా తీసుకుని చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సేవ చేస్తాడన్నారు. ఈ మూడూ ఏండ్లు మీ ముందు ఎమ్మెల్యే లేడని, ఎంపీ లేడని, మీ పోడు భూములకు, మల్లన్న సాగర్ బాధితులకు, ఈ ప్రాంత రైతుల సమస్యల మీద సుప్రీంకోర్టు వరకు కొట్లాడడమే కాకుండా గల్లీ నుంచి ఢిల్లీ దాక మీ బిడ్డయి మీ కోసం చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పని చేస్తున్నాడని గుర్తు చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా రఘునందన్‌రావును, రెండుసార్లు ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా గెలిపించారని, నిజాయితీగా ఉన్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. దుబ్బాకలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలిస్తే తొమ్మిదేళ్లుగా దుబ్బాకలో కొనసాగుతున్న సిద్దిపేట పెత్తనం ఇక నడవదన్నారు. ఖచ్చితంగా దుబ్బాకను రెవెన్యూ డివిజన్, పీజీ కాలేజ్, చేనేత కార్మికులకు పవర్ లూమ్స్ తీసుకొస్తామని, కేసీఆర్ చదివిన కామారెడ్డిలో చేనేత కార్మికుడికి ఇల్లు ఇవ్వలేదని అన్నారు. దుబ్బాక అభివృద్ధి పథంపై నడవాలంటే నీతికి, నిజాయితీకి మారు పేరైన స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. 'నేను తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమం చేస్తా. నా ముసల్దివండి పెడుతాది' అన్న కేసీఆర్ లక్ష కోట్లు అక్రమంగా సంపాదించడమే కాకుండా అమెరికాలో బాత్రూమ్‌లు కడిగే కొడుకు కేటీఆర్‌ను మంత్రిని చేసిండన్నారు. బిడ్డను ఎమ్మెల్సీ చేసి అల్లున్ని మంత్రి, సడ్డకుని కొడుకును ఎంపీని చేసి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిండని విమర్శించారు. దుబ్బాక అంటే ఉమ్మడి అంధ్రప్రదేశ్ నుండి నేటి తెలంగాణ ఏర్పాటు వరకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ గుర్తింపు ముత్యంరెడ్డి తోనే వచ్చిందన్నారు. ప్రాంతం నుంచి వచ్చిన నాయకులు మాజీ మంత్రి దివంగత చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక గడ్డ కోసం ఎంతో కష్టం చేశారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దుబ్బాకకు రావాల్సిన నిధులను అప్పటి ఎమ్మెల్యే కేసీఆర్ సిద్దిపేటకు ముత్యంరెడ్డిని మోసం చేసి తరలించుక పోయాడని, అల్లుడు హరీశ్‌రావు రామలింగన్నను మోసం చేసి నిధులను సిద్దిపేటకు తీసుకెళ్లాడని ఆరోపించారు. మామ అల్లుళ్లు కలిసి దుబ్బాక ప్రజలను మోసం చేసిన చరిత్ర ఉందన్నారు. ముత్యంరెడ్డి హయాంలోనే తిరిగి దుబ్బాకకు నిధులు సమకూర్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని గుర్తుచేశారు.

### రైతులను మోసం చేసిన గజదొంగ హరీశ్‌రావు

'వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇస్తానని మోసం చేసిన గజ దొంగ హరీశ్‌రావ్ సిద్దిపేటోళ్లకు వారం రోజుల్లోగా ఇచ్చారు. ఇక్కడి రైతులకు అన్యాయం చేసిన హరీశ్‌రావు దుబ్బాకలో ఎన్నికల ప్రచారానికి ఎందుకు వస్తున్నారు' అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం రాజకీయాల్లోకి వచ్చానని, 30 సంవత్సరాల కింద ఉన్న వివక్ష మళ్లీ దుబ్బాకలో మొదలైందన్నారు. దుబ్బాక లో సిద్దిపేటోళ్ల పెత్తనం సాగదని తేల్చి చెప్పారు. రాజకీయాలు ఏమైనా ఉంటే సిద్దిపేటలోనే చేసుకోవాలని, యువత జోలికొస్తే బట్టలు ఊడదీసి తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి మెమరీలాస్ అని, ఎంపీ సొంతూరైన కామారెడ్డి జిల్లా తుజాల్పూర్‌లో వారి అన్నను సర్పంచ్‌గా గెలిపించడానికి స్కూల్, డబుల్ బెడ్ రూమ్, కల్యాణమండపం కట్టిస్తానని చెప్పి సొంత ఊరికే అన్యాయం చేశాడని తెలిపారు. ముత్యంరెడ్డి కట్టిన చెక్ డ్యాంలతో రైతులకు సాగు నీరు అందుతోందన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై చేసిన కత్తిపోటు దాడి మేమే చేశామని ప్రచారం చేస్తున్న కేటీఆర్ అసత్య ప్రచారాలు నమ్మొద్దని, ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం పనిచేసే తనకు ఓటేసి గెలిపించాలని శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థించారు.

## వేటు పడింది..

**(మొదటి పేజీ తరువాయి)**

జరిగిందన్నారు. అలాగే హవేలీఘనపూర్ మండలం నాగపూర్ గ్రామం ప్రతినిధులు జిల్లా జనరల్ పరిశీలకుడు పృధ్వీ రాజ్ బీపీ ఐఏఎస్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి విచారానికి ఆదేశించారని తెలిపారు. ఆదేశాలప్రకారం తప్పుడు ప్రచారం చేస్తూ ఎన్నికల్లో గ్రామ మహిళ సంఘాలను మభ్య పెడుతూ సౌభాగ్య లక్ష్మి పథకం కింద రూ. 3000 ప్రభుత్వం నుంచి, వస్తాయని ప్రచారం చేశారని, జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారుల బృందం నివేదికను అనుసరించి, నాగాపూర్ వీఏఏ యాదగిరి ని విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. అలాగే పాపన్నపేట మండలం, కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహములో వార్డెన్, ఏ.మనోహర్ ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బిసి బాలుర వసతి గృహము ఏ. మనోహర్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. వార్డెన్ విధులలో నిర్లక్ష్యం వహించి, ఎన్నికల ప్రచారంలో పాల్గొనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నివేదిక ఆధారంగా వార్డెన్ ఏ. మనోహర్ ను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ ప్రచారాలలో పాల్గొనకూడదని, ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే సిసిఏ రూల్, ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

## సంక్షేమం కోసం.. సీపీఐ(ఎం)ను గెలిపించండి

**(మొదటి పేజీ తరువాయి)**

లేదన్నారు. ఇక్కడ ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని.. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పటాన్‌చెరు సమగ్రాభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మానిక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం యాదగిరి, పార్టీ నాయకులు బి.నాగేశ్వరరావు, పాండురంగా రెడ్డి, అనంతరావు, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బొంతపల్లి, దోమడుగు కాలుష్యమయం**

**నవతెలంగాణ-గుమ్మడిదల**

మండలంలోని బొంతపల్లి, దోమడుగు, అన్నారం, మంబాపూర్, గుమ్మడిదల తదితర గ్రామాలలో వ్యర్ధ రసాయన పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని పటాన్‌చెరు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ అన్నారు. మండలంలోని పారిశ్రామిక ప్రాంతంలో గల వివిధ పరిశ్రమల కార్మికులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం)తోనే సాధ్యమని.. కాబట్టి సుత్తి కొడవలి సుక్క గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ మల్లేష్, మహేందర్ రెడ్డి, నాగరాజు, వివిధ పరిశ్రమల కార్మికులు, పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు.

## సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్క్

**(మొదటి పేజీ తరువాయి)**

పారిశ్రామిక ప్రాంతంగా ఉందన్నారు. కాలుష్యం అధికంగా ఉంటుందేదని దాని తీవ్రతను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పటాన్‌చెరు ఐటీ హబ్‌గా మారబోతుందన్నారు. మెట్రోలైన్ విస్తరణ త్వరలోనే జరగబోతుందన్నారు.

28 రాష్ట్రాల నుంచి ప్రజలు వచ్చి నివసించే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరముంద న్నారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. కాలుష్యం తగ్గించడానికి కామన్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్కును ఏర్పాటు చేయనున్నామన్నారు. పటాన్‌చెరులో రిజిస్ట్రేషన్ కార్యాలయం, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, కోర్టును కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. మానవీయ కోణంలో నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నామన్నారు. విదేశీ కంపెనీలు, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నాయన్నారు. తెలంగాణ రాకముందు తలసరి ఆదాయంలో తెలంగాణ 19 స్థానంలో ఉండగా ప్రస్తుతం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉన్నామన్నారు. అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుంటామని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే అసైన్డ్ భూముల్ని క్రమబద్దీకరిస్తామన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యల గురించి సీఎంకు వినతిపత్రమిచ్చారు. అసైన్డ్ భూములను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోబడదన్నారు. కాంగ్రెస్ చేసే ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, రైతుల కోసం వ్యవసాయ గోదాము, మినీ స్టేడియం అభివృద్ధికి నిధులు కేటాయించాని సీఎంను కోరారు.

## బీఆర్ఎస్‌నే గెలిపించుకుందాం

**నవతెలంగాణ-కోహెడ**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకుందామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జీ చుక్క శ్రీనివాస్, మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్, నాయకులు గోవింద వెంకటేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల శంకర్, మండల యువత ఉపాధ్యక్షుడు తోట రాజుకుమార్, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు వజ్జపల్లి శ్రీనివాస్ పండుగ సంజీవ్, ఎర్రవెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మక తెలుగు దినపత్రిక
3
మెదక్
శుక్రవారం | 24-11-2023 | www.navatelangana.com

# ఇంటి వద్దకే బ్యాలెట్ పత్రం

**నవతెలంగాణ- కొల్చారం**

80 సంవత్సరాలు పైబడిన నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులు, వికలాంగులు గురువారం మండలం లోని వివిధ గ్రామాల్లో 22 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరి కోసం ఆయా గ్రామాలకు ఎన్నికల అధికారులు చేరుకుని ఇంటి వద్దకే వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వీరితో ఓటు వేయించారు. ముందుగా వయోవృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్ద వేసే పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఈసారి నూతనంగా వయోవృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు ఎంపీడీవో గణేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో 22 మంది వికలాంగులు వయోవృద్ధులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారి వెంకటేశం, సహాయ



పోలింగ్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

**నవతెలంగాణ -వెల్దుర్తి**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నడవలేని కురవృద్ధులు, పక్షవాతం, వికలాంగులు పోలింగ్ బూత్ వరకు నడవలేని స్థితిలో



ఉన్నవారికి అధికారులు ఇంటి వద్దకే బ్యాలెట్ పత్రం పంపించి ఓటు వేయించారు. వారికి ఇంటి వద్దకే బ్యాలెట్ పత్రాన్ని పంపించి ఓటు వేసే వెసులుబాటును కల్పించారు. గురువారం మండల వ్యాప్తంగా ఉన్న నడవలేని స్థితిలో పక్షవాతం వచ్చి లేవలేని స్థితిలో ఉన్న వికలాంగుల వద్దకు జిల్లా పోలింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ అధికారులు శ్రీశైలం పద్మారావు మైక్రో అబ్జర్వర్ పున్నం చంద్రం బి ఎల్ వో అధికారుల సమక్షంలో ఇంటి వద్ద సీక్రెట్ గా బ్యాలెట్ పత్రంపై ఓటు వేయాలన్నారు. వీరికి ఎస్కార్ట్‌గా పోలీసులు బబ్లు చౌహాన్‌తో పాటు ఇతరులు ఉన్నారు.

## సునితా రెడ్డి విజయం కోసం సైనికుల్లా పనిచేస్తాం

**ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు**



**నవతెలంగాణ- కొల్చారం**

బీఆర్‌ఎస్ అభ్యర్థి సునితాలక్ష్మారెడ్డి విజయం కోసం కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేస్తామని ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు. బీఆర్‌ఎస్ అమలు పరిచిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సునితాలక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. ఏదేమైనా నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



**నవ తెలంగాణ-నిజాంపేట**

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ అనిల్ కుమార్, దయాకర్ ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు. అదేవిధంగా నస్కల్ గ్రామంలో పంగా కవిత ఆధ్వర్యంలో, చల్మెడ గ్రామంలో ఎంపీటీసీ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాలు జోరుగా కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కాళేశ్వరం నీటిని నిజాంపేట మండలానికి తరలించడానికి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలోకే వెంకటాపూర్, బీఆర్ఎస్ నాయకులు సిద్ధ రాములు అక్కల దుబ్బరాజు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీలను ఆదుకున్న సీఎం కేసీఆర్

**నవతెలంగాణ-చేగుంట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మక్క రాజుపేట రోడ్‌లో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్లో గురువారం మండల మండల మైనార్టీ సీనియర్ నాయకులు సాబేర్ హుస్సేన్ జన్మదినం సందర్భంగా మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్‌లు హాజరై సాబీర్ హుస్సేన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మైనార్టీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎంపీగా మీ అందరి ఆశీర్వాదంతో గెలిచానని, తాను ఏడు నియోజకవర్గాలలో దుబ్బాక నియోజకవర్గాన్ని




ఎంతో అభివృద్ధి చేశానన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలని, ముస్లిం మైనార్టీ సోదరి సోదరులకు, ప్రతి ఒక్కరికి అండగా ఉండి మీ సేవ చేసుకుంటానని తెలిపారు. చేగుంట, నర్సింగ్ మండలాల మైనార్టీ నాయకులు, మహమ్మద్ అలీ, షకీల్, జలీల్, రహీముద్దీన్, మహమ్మద్ భాకర్, మహమ్మద్ సలీం, ముజ్జు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ, మహిళలు రైస్ వున్నిస బేగం, తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవంలో గీతా విద్యార్థుల ప్రతిభ



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

ఈ- అభ్యాస్ అకాడమీ వారు ప్రతి ఏటా 6 నుంచి 10వ వతరగతి విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఐ.ఐ.టి , నీట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు. ఎంసెట్, నీట్, జెఈఈలలో ర్యాంకులు సాధించే విధంగా నిర్వహిస్తున్న "రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవ్" పరీక్షలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జె.రాంచరణ్ 100 మార్కులకుగాను 92 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించడం జరిగింది. 90 మార్కులతో మహేష్ యాదవ్, 88 మార్కులతో యం.సాయిచరణ్ రెడ్డి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బి.రాఘవేందర్ గౌడ్, డైరెక్టర్, మున్సిపల్ కౌన్సిలర్ నారాయణ గుప్త ఉపాధ్యాయులు నరేందర్, సల్మా, మధు శ్రావణ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి

**డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు**

**నవతెలంగాణ-మెదక్**

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో డిప్యూటి ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఈ నెల 9న విడుదల చేసిన లేఖలో ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలు కొనసాగిస్తున్నట్లు



ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం విడ్డూరకరంగా ఉందని, తక్షణమే ప్రభుత్వ క్యాంప్ కార్యాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రాజేష్, బొజ్జ పవన్, కౌన్సిలర్లు దాయర లింగం, అవారి శేకర్, అఫ్జల్‌లు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీతోనే నర్సాపూర్ అభివృద్ధి

**నవతెలంగాణ-కౌడిపల్లి**



కౌడిపల్లి ప్రజలు ఆదరించి గెలిపిస్తే నర్సాపూర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ బి.ఎస్.పి అభ్యర్థి కుతాడి నరసింహులు అన్నారు గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్ల పాలనలో నర్సాపూర్ అభివృద్ధి చెందలేదని తనకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నర్సాపూర్ అని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రతి ఊరికి రోడ్లు, బస్సు సౌకర్యం ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్యుల అందుబాటులో ఉండేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రవి గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొయ్య నరసింహులు, నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ అభిలాష్, జిల్లా ఎస్ఎస్‌యు ప్రధాన కార్యదర్శి గల్లా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి ప్రజలను కోరారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని రంగయ్య పల్లి చెట్ల గౌరారం కోనాయిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. కేసీఆర్ వల్లే ఇంటింటికి తాగునీరు రైతుల సంక్షేమం కోసం రైతు భిన్న రైతు బంధు ఉచిత విద్యుత్ లాంటి పథకాలను తీసుకు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, రంగయ్యపల్లి ఉప సర్పంచ్ నవీన్, మహబూబ్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలకు గజ్వేల్‌లో స్థానం లేదు

**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

కాంగ్రెస్, బీజేపీలకు గజ్వేల్‌లో స్థానం లేదని కేవలం డిపాజిట్ల కోసమే తాపత్రయపడుతున్నాయని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో రేఖా మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు 50 మంది యువకులు వంటేరు ప్రతాపరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి బి.ఆర్.ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి చేశారన్నారు అభివృద్ధి సంక్షేమం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మాత్రమే గజ్వేల్ నియోజకవర్గం ఓటర్లు ఓటు



వేస్తారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ప్రేమ్ దాస్, ముత్యం, రాజు, నవీన్, అర్జున్ కుమార్ నర్సింగ్ రావు నితిన్ ప్రదీప్, హరీష్, పవన్ రవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి సాయికుమార్, కోనాయిపల్లి పిటి ఉపసర్పంచ్ మన్నే ధర్మేందర్, శేఖర్, మధు గౌడ్, కృష్ణ గౌడ్, రామకృష్ణ సత్యం తదితరులున్నారు.

## తూప్రాన్‌లో ఊపందుకున్న ప్రచారం



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. గురువారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు 13వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారితో కలిసి భారీ రోడ్ షో నిర్వహించి, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కేసీఆర్‌తోనే నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందిందని గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 10 సంవత్సరాల్లోనే చేసి చూపించిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ సత్తార్ చంద్రారెడి, పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బీఆర్ఎస్‌లో చేరిక

**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. అనంతరం మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోల్కొండ కిషన్ రావు దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపూర్ గ్రామ 40 మంది యువకులు దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ఆర్ఎంపీ డాక్టర్ కుమ్మరి కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, పోచయ్య యువకులు చేరారు. మూడోసారి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని, అభివృద్ధి కూడా కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోరగొల్ల రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు



నర్సింలు, నాయకులు స్వామికిరణ్, చౌదరి శ్రీనివాస్, కృష్ణ, నాగరాజు, పోచయ్య, బిక్షపతి, నర్సింలు, నరసయ్య, నవీన్, కృపాకర్, సందీప్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం



● ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువ నేత నేతి చిన్న సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్‌కు చోటు లేదన్నారు. గజ్వేల్‌లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని, సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. గజ్వేల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఉమాదేవి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నాయకులు రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ అమర సేనా రెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి 2001 నుంచి పార్టీలో ఉండి తెలంగాణ కోసం ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇంటింటికి నల్ల కనెక్షన్, ప్రతి రైతుకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, ఒంటరి మహిళ పింఛన్, బీడీ కార్మికులకు పింఛన్, 57 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, కేసీఆర్ కిట్టు, న్యూట్రిషన్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. డంపింగ్ యార్డ్, వైకుంతధామాలు, ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్, హరితహారం మొక్కలను నాటడం మొదలగు అభివృద్ధి పనులను కూడా చేయడం జరిగిందన్నారు. కాలేశ్వరం నీటితో కొండపోచమ్మ ద్వారా నిజాం పేట, రామాయంపేట మండలంలోని చెరువు కుంటలను నింపడం, 19 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఎంతో కృషి చేశారన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి మెదక్ నియోజకవర్గంలోని మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు వేయించారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావును గెలిపించండి



● రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి హరీశ్‌రావును గెలిపించాలని ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఎంపీపీ బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి హరీశ్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్వ రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గ్యార తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ సంపంగి తిరుపతి, సీనియర్ నాయకులు గ్యారా శ్రీనివాస్ ,మాజీ జెడ్పిటిసి యాదగిరి, మాజీ ఎంపీటీసీ నర్సింలు, యువజన నాయకులు సంపంగి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఈటల మాయమాటలకు విడిపోతే నష్టపోతాం

● ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ లీగల్‌సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ- గజ్వేల్

ముదిరాజుల మధ్య బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ చిచ్చు పెడుతున్నారని, మతతత్వ మత్తులో రాజేందర్ మాట్లాడుతున్నారని ముదిరా జ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సేల్ నేత, హైకోర్టు న్యాయ వాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య, రాష్ట్రయూత్ ప్రెసిడెంట్ జగన్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, మండల ప్రెసిడెంట్ మధు ముదిరాజ్ సంగం మండల ప్రెసిడెంట్ కొంటెమైన నర్సింలు కొండపాక అధ్యక్షుడు జర్ర రాజు మర్కుక్ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ, భాస్కర్, రమేష్ ,మనోహర్, చంద్రం గొడుగు స్వామి, చందు నాగరాజు ,వెంకటేష్ పాల్గొన్నారు.

## దుబ్బాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతుందని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, కోఆప్షన్ సభ్యుడు హైమద్ అన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిందేమీలేదని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గునమ్మగారి ప్రసాద్, భాను, ప్రశాంత్, రంజిత్ పలువురు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటీగడ్డ కిష్టాపూర్‌లో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-తొగుట:

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని సర్పంచ్ దామ రంచ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏటీగడ్డ కిష్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు రావాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ యాదవ్, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు,కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి



నవతెలంగాణ- కౌడిపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని నర్సాపూర్ బీఆర్ఎ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిలు అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కంచనపల్లి, భుర్గుగడ్డ, పాంపల్లి, సదాశివ పల్లి, ధర్మసాగర్, కౌడిపల్లి తదితర గ్రామాలలో ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వారు మాట్లాడుతూ అభివృద్ధిని కాంక్షించే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్, బీజెపిలు తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. 24 గంటల ఉచిత కరెంటు, సౌభాగ్య లక్ష్మితో మహిళలకు ప్రత్యేక గౌరవం, 2500 రూ, 400కే వంటగ్యాస్, అసైన్డ్ భూములకు పట్టాలు కల్పించి ప్రతి భూమి రైతులకు యాజమాన్యం కల్పిస్తామన్నారు. స్తమన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో రైతులను మహారాజులను చేయాలనే లక్ష్యంతో రైతుంబంధు, కేసీఆర్ అభివృద్ధిని చేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ గుప్తా, పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, రాష్ట్ర నాయకులు చిలుముల ,నర్సింహారెడ్డి,నవీన్ రావు, దుర్గా రెడ్డి ,రాజీ రెడ్డి, సర్పంచులు శోభ నర్సింగ్ రావు,తాటి అంజమ్మ నర్సింలు, ఎంపీటీసీలు, కాలేరు మంజుల శివాంజనేయులు, శివయ్య మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి మాజీ ఎంపీటీసీ బోయిని లక్ష్మీ వీరయ్య, మహమ్మద్ నగర్ సొసైటీ డైరెక్టర్ గాదె ఓ ా య ి ం గ ి ర ి ఉపసర్పంచులు శ్రీనివాస్ గౌడ్, నరహరి, లక్ష్మీనారాయణ, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు చల్లా శ్రీనివాస్ నాయకులు మహిపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి ,రంగారెడ్డి, మైసగౌడ్ లింగం, పుండరికం గౌడ్, యదగౌడ్ తాటి ఆంజనేయులు అమర్ సింగ్ హిళ నాయకురాలు మట్ట నీరజ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు హేష్ కౌడిపల్లి యువసేన సభ్యులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పూర్తయి ఇండ్లు నిర్మించిన స్థలాన్ని పక్కనున్న దేవాదాయ స్థలం చూపి కాజేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ స్థలానికి సంబంధించి వ్యవసాయ పట్టా పాస్ పుస్తకం మ్యూటేషన్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యుడి పేరు వచ్చింది వాస్తవమా కాదా

## నీలం మధు పది భరోసాలు

● ఆదరించండి.. ఆశీర్వదించండి :

బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ - పటాన్ చెరు

పటాన్‌చెరు ప్రజల సంక్షేమం, అభివద్దే లక్ష్యంగా తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టబోయే పనుల గురించి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పది భరోసాల పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా ఈ మ్యానిఫెస్టో రూపకల్పన చేశారు. ముఖ్యంగా రైతులు, మహిళలు యువత, నిరుద్యోగులకు ఉపాధితోపాటు ప్రతీ ఇంటికి సంక్షేమం, ఆరోగ్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. చిట్కుల్‌లోని ఎన్ఎమ్ఆర్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి 'పటాన్ చెరు ప్రజలకు నీలం మధు అన్న భరోసా' పేరుతో ఈ మ్యానిఫెస్టోను గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుం బంలో పుట్టిన తాను అన్ని రకాల సమస్యలను కష్టాలను చూసి స్వశక్తితో ఎదిగానన్నారు. పేదింటి బిడ్డగా ప్రజల కష్టాలు స్వయంగా తెలుసని ఆ ప్రజల కష్టాలు తీర్చడానికి ఈ మ్యానిఫెస్టో తయారు చేశామన్నారు. ఈ పది భరోసాలతో ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, ఉపాధితో పాటు సంక్షేమం, అభివద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పని చేసే కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. ఈ మేనిఫెస్టో ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించడంతోపాటు మౌలిక వస్తువుతో కల్పనకు సైతం ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు వివరించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాటిమాటికి అవినీతి నిరూపించాలని సవాల్ విసురుతున్నాడని.. 'ఇదిగో ఇవే నీ అవినీతికి సాక్షాలు' అంటూ పలు ఆరోపణలు చేశారు. చిట్కుల్లో సర్వేనెంబర్ 309 లో 2004లో వెంచర్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. అమీన్పూర్‌లో సర్వేనెంబర్ 1001 నుంచి 1056 తో పాటు పటేల్ గూడా లో ఎమ్మెల్యే అనుచరుల భూభాగోతం, మాంబాపూర్‌లో వందల ఎకరాల భూ కబ్జా విషయాలు ప్రజలకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి సభ సాక్షిగా పోటీ నుంచి తప్పుకుంటున్న ఎమ్మెల్యే తన మాట నిలబెట్టుకోవాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-చేర్యాల

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేర్యాల మండలంలోని నాగపురిలో గురువారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జీడాల సురేష్, సీనియర్ నాయకులు శ్రీను, మహేందర్, బీజేపీ నుంచి వార్డు సభ్యులు చిరుమల్ల కిష్టమ్మ, చంద్ర శేఖరచారి, దేవలపల్లి స్వరూప తలారి నారాయణ తో పాటు యువత బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎంపీపీ కర్ణాకర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్, ఉప సర్పంచ్ ఎల్లేశం, గ్రామ యూత్ అధ్యక్షుడు స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు భీమరాజు, సీనియర్ నాయకులు నర్సింలు, సత్యనారాయణ, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసే అబద్ధ ప్రచారాన్ని నమ్మొద్దు



నవతెలంగాణ ములుగు

ములుగు మండలంలోని బండ మైలారం గ్రామంలో సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు 50 మంది యువకులు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. అనిల్ మహేష్ నాగరాజు రమేష్ ఆనంద్ నర్సింలు కుమార్ దేవేందర్ మల్లేష్ హనుమంత్ రాజు తదితరులున్నారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం



**నవతెలంగాణ ములుగు:** ములుగు మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో గురువారం వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం 50 ఏళ్ల ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు.

# మున్నూరు కాపులను గుర్తించి గౌరవించిన పార్టీ బీఆర్ఎస్



నవతెలంగాణ-సిద్దిపేట

జనాభాలో 24 శాతం ఉన్న మున్నూరు కాపులను బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే గుర్తించి, పది ఎమ్మెల్యే స్థానాలను కేటాయించిందని, అన్ని రకాల పదవులను ఇచ్చిందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య అన్నారు. గురువారం పట్టణంలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నాటి నుంచి, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్‌కు మున్నూరు కాపులు అండగా ఉన్నారని అన్నారు. తమ పిల్లలు చదువుకోవడానికి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని అన్నారు. తమను గుర్తించి గౌరవించిన పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని, మూడవసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు కృషి చేస్తామని, మంత్రి హరీశ్ రావుకు లక్ష 50 వేల మెజార్టీ తెచ్చేందుకు భాగస్వామ్యం అవుతామని అన్నారు. రూ.5 వేల కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ సాయిరాం, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు నాయకం మల్లయ్య, పట్టణ అధ్యక్షులు నాయకం లక్ష్మన్ మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు సహకారంతో సిద్దిపేట పట్టణం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దేవులపల్లి ఎల్లయ్య, అల్లం ఎల్లం, ఆకుల హరీష్, నాయకం వెంకటేష్, భూమయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### 15వ వార్డులో ప్రచారం

సిద్దిపేట పట్టణ 15 వార్డు ఇమాంబాద్‌లో సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా స్థానిక వార్డు కౌన్సిలర్ పాతురి సులోచన-శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇంటింటికి కలియతిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ప్రచారం నిర్వహించారు.

### ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో..

నిత్యం సిద్దిపేట అభివృద్దే లక్ష్యంగా పనిచేసే మంత్రి హరీశ్‌రావును లక్షయాభైవేల మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సిద్దిపేట ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ సందులపురం రాజు ప్రజలను కోరారు. సిద్దిపేట అభివృద్ధి రాష్ట్రానికే మోడల్‌గా నిలిచిందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేటలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించారు. హరీశ్ రావును అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గాజిరెడ్డిపల్లి, గాజిరెడ్డిపల్లి తండా, బూరుగుపల్లి, రాజుపేట తండ, పోచమ్మరల్, పోచమ్మరాళ్ తండా, సుల్తాన్ పూర్ తండా, జక్కన్నపేట్, సర్దన, గ్రామపంచాయతీ పరిధిలో పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ వలసవాదుల మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ తలపెట్టిన సంక్షేమ పథకాలు పల్లెల్లో ప్రతి గడప గడపకు వెళ్లాయన్నారు. మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియకుండా ఉండే పరిస్థితి ఉందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ 24 గంటలు ఉచిత నాణ్యమైన కరెంట్ అందిస్తున్నారని, రైతు బీమా, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి పథకాల అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, బీ ఆర్ఎస్ మండల ఇంచార్జ్ బాల్ రెడ్డి ఎంపీపీ నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి మాణిక్య రెడ్డి, సర్పంచులు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, యామిరెడ్డి, కిషన్ నాయక్, సరిత సాయ గౌడ్, సంధ్యారాణి సాయిలు, మంద శ్రీహరి, లక్ష్మీనారాయణ, పద్మ వెంకట్, లింగం, మండల పార్టీ నాయకులు మేకల సాయిలు, సాప సాయిలు, రామచంద్ర రెడ్డి, మోహన్ గౌడ్, నరేందర్ రెడ్డి, సిద్ది రెడ్డి, దుర్గారావు, బిక్షపతి రెడ్డి, ప్రవీణ్, రవీందర్ గౌడ్, బాలరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో ఐవోటీది కీలక భూమిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆరోగ్య పరిరక్షణలో ఐవోటీ కీలక భూమిక పోషిస్తోందని ఐఐటీ హైదరాబాద్ లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత్ ఆచార్య అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమంలో భాగంగా, గురువారం ఆయన 'ఐవోటీ చిక్కులు: శక్తి, పనితీరు, కత్రిమ మేథ' అనే అంశంపై ఉపన్యసించారు. ఆరోగ్య సంరక్షణపై తన పరిశోధనా అనుభవం, భవిష్యత్తు పరిధి, ఈసీఈ విభాగం పరిశోధన చేపట్టే వీలున్న ఫ్లెక్సిబుల్ ఎకౌస్టిక్ ఎమిషన్ సెన్సార్ల గురించి వివరించారు. ఆరోగ్య సంరక్షణలో నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి వీఎల్ఎస్ఐ, కత్రిమమేథ, ఐవోటీల ఏకీకరణ గురించి డాక్టర్ అమిత్ నొక్కిచెప్పారు. భౌతిక, మానసిక, ప్రవర్తనా లోపాల ప్రభావం, సహజ నిద్ర విధానాలకు భంగం కలిగించడంలో ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల పాత్రలను డాక్టర్ ఆచార్య వివరించారు. మెలటోనిన్ హార్మోన్, జీవసంబంధమైన విధులపై దాని ప్రభావం, సూర్యరశ్మి మానవ దేహంపై ఎక్కువసేపు పడడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు తగిన విశ్లేషణాత్మక జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవితో కలిపి కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ కె.మంజునాథాచారి అతిథిని సత్కరించారు. ఆ తరువాత, జేఎన్టీయూ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రహీమ్ 'ఐవోటీ - సవాళ్లు, అవకాశాల'పై ప్రసంగించారు. శనివారం వరకు కొనసాగనున్న ఈ ఎఫ్‌డీపీలో పాల్గొంటున్న వారికి ఐవోటీ రంగంలో విలువైన జ్ఞానం,నై పుణ్యాలను అందిస్తోంది.

## కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ పల్లా

కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి



**నవతెలంగాణ-మద్దూరు:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అని పల్లా రాజేశ్వర్ రెడ్డిని జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని తోర్నాల, బైరాన్ పల్లి, బెక్కల్, కొండాపూర్, దుబ్బ తండా, హనుమ తండా, జాలపల్లి, దూల్మిట్ట, లింగాపూర్, మద్దూరు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్‌తో పాటు రాజేశ్వర్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమన్నారు. పల్లా జనగామకు వచ్చింది భూ కబ్జాలు చేయడం కోసమేనని అన్నారు. పల్లా ముత్తిరెడ్డిని మించిన భూ కబ్జాదారుడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, సీఎం కేసీఆర్ తెలంగాణ సంపదను దోచుకుంటున్నాడని అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, కూకట్ల బాలరాజు యాదవ్, ఎంపీటీసీ నంకు, మద్దూరు ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం, మాజీ సర్పంచ్ ముక్తార్ అహ్మద్, నాయకులు తాజ్ మహమ్మద్, బూరుగు రాజు,ఎఫ్ఎం షౌకత్ అలీ, ఎండి పసి అహ్మద్, పాల్గొన్నారు.

## ఓ యువత ఓటేయండి

నవతెలంగాణ - సిద్దిపేట

నువ్వు నేను మనం జనమై
కదిలి ఓటు వేసిన చోటున
ప్రజాస్వామ్య ప్రభుత్వమే
ప్రబలుతుంది
నీ ఓటు వేయకున్నా నీకు విలువేముంది
ఓటు వేసినప్పుడే ప్రశ్నించే బలముంటది
ఎనబై ఏళ్ల వృద్ధులైనా,
కాటికి కాలు చాపిన వారైనా
ఓటు వేసిన మరుక్షణం
ఈ జన్మ సార్ధకతయిందంటరు
మనమంతా ఒక్కసారి ఆలోచిద్దాం
ఓటు వేయ తరులుదాం
నవ యువతలకు స్ఫూర్తినింప
ప్రజాస్వామ్య భారతాన ఓటు వేసి
ప్రజలందరి నమ్మకాన్ని నిలబెట్టేలా
ఓటే ఆయుధమని నిరూపిద్దాం
ఓటు విలువను మరోసారి గుర్తిద్దాం.

- ఉండ్రాళ్ల రాజేశం, కవి, ఉపాధ్యాయులు

## అత్తకోసం కోడళ్ల ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-కొల్చారం

గెలుపే లక్ష్యంగా అత్తకోసం కోడళ్లు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గురువారం మండలంలోని అప్పాజిపల్లి, వెంకటాపూర్, పోతంశేట్టిపల్లి గ్రామాల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునితాలక్ష్మారెడ్డికి మద్దతుగా ఆమె కోడళ్లు రుత్విక రెడ్డి, కీర్తి రెడ్డిలు విస్తృత పర్యటనలు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్, రైతు బంధు, రైతు భీమా, వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి సునితాలక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘాల సంతోష్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, ధన్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, యువజన విభాగం మండల అధ్యక్షులు సంతోష్ రావు, యాదాగౌడ్, యువజన విభాగం జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, నాయకులు నాగరాజు, రవీందర్, శ్రీకాంత్, సోమ నర్సింలు పాల్గొన్నారు.

## సతీష్ అన్నకే మా ఓటు



నవతెలంగాణ-అక్కన్నపేట

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ విజయం కోసం అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామంలో గురువారం ప్రచారం చేశారు. తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అక్కన్నపేట మండల జడ్పీటీసీ భూక్య మంగ శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మండల బిఆర్ఎస్ మహిళ విభాగం అధ్యక్షురాలు వెల్డి శోభారాణి, మండల మహిళ నాయకురాలు యేలేటి నిర్మల, సర్పంచ్ దినేష్ రెడ్డి, అక్కన్నపేట మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పుల్లూరి శ్యామ్, మండల యువజన విభాగం అధ్యక్షులు చిట్యాల సంపత్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఇరుగు రమేష్, ప్రధాన కార్యదర్శి వొద్దిరాల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు యేలేటి మల్లారెడ్డి, బత్తుల సంపత్ పాల్గొన్నారు.

## హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండంరాజ్ పల్లి, ఖాతా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సోసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి,జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచులు నారోజు విజయలక్ష్మి బ్రహ్మాచారి, చల్ల దశమంత రెడ్డి, ఉపసర్పంచ్లు ప్రభాకర్ రెడ్డి, వాణి ప్రసాద్, ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక రాజిరెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్,కోఆప్షన్ సభ్యులు ఎం.డీ.రహీం, నాయకులు రాంచంద్రా రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి,దువ్వల మల్లయ్య,వెంకట్ రెడ్డి,రాగుల సారయ్య,మహిపాల్ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,గోవిందారం రవి,మ్యాక కనకయ్య, ఆరెపల్లి రాములు, రాజయ్య, భగవాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చంద్రారెడ్డి, మహిళా నాయకురాలు గుడికందుల పద్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి సతీష్ అన్నను గెలిపిద్దాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వంగ రామయ్య పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందామని గురువారం సర్పంచ్ వంగవిజయలక్ష్మి ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామానికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసిన అభివృద్ధి పనులతో పాటు బిఆర్ఎస్ మేనిఫెస్టో ను ప్రజలకు అందించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలిపిస్తే జరగబోయే అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రామవరంలో బీఆర్ఎస్ ప్రచారం



**నవతెలంగాణ-అక్కన్నపేట:** రామవరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. సతీష్‌కుమార్‌కు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించాలని ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడబోయిన మధుసుధన్ రెడ్డి, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, రిక్కల వెంకట్ రెడ్డి,రాజయ్య, వీరాస్వామి,రాజన్న, ఓలద్రి మహేష్ రెడ్డి, సమ్మయ్య,గణేష్ రెడ్డి,రాజు, సంపత్, చందు మరియు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పోటీ గజ్వేల్ ప్రజల అదృష్టం



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్:** సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రావడమే నియోజకవర్గ ప్రజల అదృష్టమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రహీం అన్నారు. గురువారం వార్డులో బి ఆర్ ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 30న గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి లక్ష మెజారిటీతో సీఎం కేసీఆర్ ను గెలిపించుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టిరాజు, బండిఅరుణ్, నర్సింలు, యాదగిరి, రమేష్, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- ప్రతి సంఘటనను నిశితంగా గమనించాలి : సీపీ శ్వేత

**నవతెలంగాణ జగదేవపూర్**

అసెంబ్లీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని, ప్రతి సంఘటనను నిశితంగా గమనించాలని సీపీ శ్వేత అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జగదేవపూర్ పోలీస్‌స్టేషన్‌ను సిద్దిపేట సీపీ శ్వేత పరిశీలించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి గజ్వేల్ ఏసీపీ రమేష్, గజ్వేల్ రూరల్ సీఐ జానకిరామ్‌రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, మర్కుక్ ఎస్ఐ శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. పటిష్టమైన బందోబస్తు గురించి సూచనలు సలహాలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఓటర్లకు, రాజకీయ నాయకులకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్నలో కత్తెర పురుగును నివారించాలి

- ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా.ఎస్.శ్రీదేవి

**నవతెలంగాణ- సిద్దిపేటరూరల్**

యాసంగి మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు తెగులు సోకడం వల్ల పంట ఎదుగుదల ఆగిపోతుందని, దీనికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా.ఎస్.శ్రీదేవి అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, వెంకటాపూర్ గ్రామాలలో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, బీన్స్ పంటలను శాస్త్రవేత్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు, వేపనూనె 5 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎకరానికి ఒక దీపపు ఎర పెట్టుకోవడంతో కత్తెర పురుగు ఉధృతిని తగ్గించొచ్చని సూచించారు. బీన్స్ పంటలో ఆకు ముడత పురుగు, పచ్చదోమ నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు పిచికారీ చేయాలని సూచించారు. కంది పంటలో మచ్చల పురుగు నివారణకు ఫ్లూబెన్డమైడ్ 0.3 మిలీ, 10 గ్రాములు 13:0:45 కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. పొద్దుతిరుగుడు పంటలో పచ్చదోమ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులు వానాకాలం వరికొయ్యలను కాల్చకుండా నేలలో కలియదున్నడం వలన పోషకాలు అన్ని నేలలోకి ఇంకి, పై పాటుగా వేసే ఎరువుల శాతం తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ జక్కుల విజయ్, శాస్త్రవేత్తలు రమాదేవి, సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్ సాయి, రైతులు రామరాజు, వెంకటేష్, భూమయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌ను గెలిపించేవి కేసీఆర్ పథకాలే

**నవ తెలంగాణ- రాయపోల్**



సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయని రాయపోల్ వార్డు సభ్యులు పంబాల శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు రాంపల్లి సతీష్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంపల్లి విష్ణు, పుట్ట నవీన్, స్వామి,బాలకృష్ణ,నవీన్, అజయ్,శివ కుమార్,శ్రీకాంత్,నాగరాజు, సాయిబాబు,చంద్రం,స్టాలిన్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మాయమాటలు వినకండి

**నవ తెలంగాణ -గజ్వేల్**



బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోస పోవద్దని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 19 వార్డు కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు అన్నారు. ఓట్లు ఉన్నప్పుడే ఆ పార్టీల నాయకులు కల్పిస్తున్నారని ఆరోపించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి ముఖ్యమంత్రి తోనే సాధ్యమైందని చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాలచంద్రం పాల్గొన్నారు..

# అంతక్కపేట, చౌటపల్లి సీఏల తొలగింపు

**నవతెలంగాణ-అక్కన్నపేట**

అక్కన్నపేట మండలంలోని అంతక పేట గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోళ్లలో సీఏలదే ఇష్టారాజ్యం అనే శీర్షిక నవతెలంగాణలో ఈ నెల 18న ప్రచురించిర వార్తకు స్పందించిన ఏపీఎం శ్రీనివాస్, సీసీలు తిరుపతి , బిక్షపతి విచారణ చేపట్టారు. అంతక్కపేట సీఏ మంగదేవి, చౌటపల్లి సీఏ కౌసల్య కొనుగోళ్లలో ఇష్టానుసారంగా వ్యవహరించి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. అవకతవకలపై డీపీఎంకు నివేదించగా అంతకపేట, చౌటపల్లి సీఏలను వరి ధాన్యం కొనుగోలు కమిటీల నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. ఆ ఇద్దరు సీఏలకు మెమోలు జారీ చేసినట్లు ఏపీఎం తెలిపారు. వారిద్దరి స్థానంలో వేరేవాళ్లను నియమించి కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని తెలియజేశారు. సంఘాలలో నిబంధనలకు లోబడి పని చేయాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మద్యం అక్రమ రవాణా చేయొద్దు

నియోజకవర్గ పరిశీలకులు వెంకటేష్

**నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్**



ఎన్నికల నేపథ్యంలో వైన్‌షాప్‌ల నిర్వాహకులు మద్యం అక్రమ రవాణాకు తావు ఇవ్వొద్దని నియోజకవర్గ వ్యయ పరిశీలకులు వెంకటేష్ బాబు సూచించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని రేణుక బార్, ఎం.టీ.ఆర్ వైన్స్, పైడిద్ద రాజు వైన్స్ షాపులను పరిశీలించారు. వైన్ షాపుల పని తీరును, మద్యం విక్రయాలను, రిజిస్టర్లను, సి.సి. కెమెరాలను పరిశీలించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఎక్సైజ్ సి ఐ పవన్, ఎస్సై దామోదర్, సిబ్బంది ఖాలిక్, రాజి రెడ్డి పాల్గొన్నారు.

## రేవంత్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**నవ తెలంగాణ మిరు దొడ్డి**

దుబ్బాక పట్టణంలో గురువారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విజయభేరి సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. మిరుదొడ్డి మండల కేంద్రం నుండి పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తరలి వెళ్లడంతో కాంగ్రెస్ శ్రేణులు నూతన జోష్ నెలకొంది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం జరిగిందన్నారు.

## రాష్ట్రానికి ఆదర్శం గజ్వేల్ మున్సిపాలిటీ



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

రాష్ట్రంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా ఉంచాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. గురువారం వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో సీఎం కేసీఆర్ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కుర్రె సాయి రెడ్డి, తుమ్మ నరసింహులు, మామిడి నరేష్, కుర్రె మహేందర్ రెడ్డి, మామిడి సురేష్, కుర్రె కరుణాకర్, మర్రి స్వామి, బెదిరమైన కుమార్, ఎల్ల శ్రీనివాస్, ఎల్ల వెంకటేశం, బోయిని యాదయ్య, కొంగాల వేణు, కోనమైన రమేష్, పాసికంటి శ్రీనివాస్, ఆడెపు నాగరాజు, ఎల్ల స్వామి, జంగాపల్లి మధు, పూదరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీని నమ్మితే ఆగమవుతాం

- జగ్గారెడ్డివి దొంగ మాటలు
- సంగారెడ్డి ఎవరి హయాంలో అభివృద్ధి చెందిందో ప్రజలు గుర్తుంచుకోవాలి
- రోడ్ షోలో మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సదాశివపేట

'కాంగ్రెస్, బీజేపీని నమ్మితే ఆగం అవుతాం'అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండకుండా.. ఇప్పుడు ఎన్నికలు రాగానే కల్లబొల్లి మాటలు చెబుతూ మోసం చేయడానికి వస్తున్నాడని.. కాబట్టి ఆయన మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. జగ్గారెడ్డి చెప్పేవి దొంగ మాటలు అంటూ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా సదాశివపేటలో గురువారం నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో సంగారెడ్డి అభివృద్ధి చెందలేదని.. బీఆర్ఎస్ పాలనలోనే ఈ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. సదాశివపేట మండలంలోని అన్ని గ్రామాలకు భవనాలు మంజూరు చేశామన్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఐదేండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండకుండా హైదరాబాద్‌కే పరిమితమయ్యారన్నారు. కానీ నేడు ఎన్నికలు రాగానే ఇక్కడికి వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి గెలవాలని ప్రయత్నం చేస్తున్నాడని, వారి మాయ మాటలను ప్రజలను నమ్మొద్దన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చింతా ప్రభాకర్.. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నాడన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశాడని గుర్తు చేశారు. కాబట్టి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే చింతా ప్రభాకర్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మామిళ్ళ రాజేందర్, డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చే ఓటర్లకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ పోలింగ్ బూత్‌లను, స్ట్రాంగ్ రూంలను, మాక్ పోలింగ్ నిర్వహించే ఈవీఎంలను గురువారం పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ వెంకారెడ్డితో కలిసి ఎన్నికల సిబ్బందికి విధుల నిర్వహణ గురించి వివరించారు. ఈవీఎంల పని విధానం, మాక్ పోలింగ్ ఎలా నిర్వహిస్తారో ఏజెంట్లకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జోరుగా దామోదర్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మునిపల్లి

అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ గురువారం బొడిశెట్టిపల్లి, లింగంపల్లి, మొగదుంపల్లి, కంకోల్, మేళసంఘం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ మహిళా కార్యకర్తతో ఆరు గ్యారెంటీ పథకాల మేనిఫెస్టో చదివించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. కాబట్టి చేతి గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మీర్ ఇలాల్ రజియుదిన్, (అసత్ పటేల్ ), సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తాటిపల్లి ప్రదీప్ రెడ్డి,కుఎ్నాగారం వీర్ శెట్టి,సంగమేశ్వర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం'

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు
- ఆ పార్టీ నాయకురాలు త్రిషా



నవతెలంగాణ-జోగిపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుందని అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహా కూతురు త్రిషా అన్నారు. జోగిపేటలోని 15, 16, 17, 18 వార్డుల్లో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం 17వ వార్డు పరిధిలోని తూర్పుగౌని ముదిరాజ్ సంఘంలో ఆ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె ప్రసంగించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి 60 ఏండ్ల కళను కాంగ్రెస్ సాకారం చేసిందన్నారు. అలాగే ప్రస్తుతం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంట్లో ఒక్కరికే పించన్ అందిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా భార్యభర్తలకు రూ.4 వేల పించన్ అందిస్తామన్నారు. మహాలక్ష్మీ పథకం కింద రూ.2500, రూ.500కే గ్యాస్ సిలెండర్, గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచితంగా అందిస్తుందన్నారు. తెలంగాణలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు కలిపస్తుందన్నారు. అందోల్‌లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత జోగిపేటకు ప్రత్యేక గుర్తింపును తెచ్చే బాధ్యత తనదని.. తన తండ్రి ఈ ఆందోల్‌ను తల్లిలా భావిస్తున్నారన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్.సురేందర్ గౌడ్, రేఖ ప్రవీణ్, రంగ సురేష్, డి.శంకర్, హరిక్రిష్ణ గౌడ్, చందర్, కో ఆప్షన్ సభ్యుడు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, సత్యవత్, శ్రీనివాస్, మధు, సతీష్, రవి, క్రిష్ణ, అక్బర్, ఖాజా, సుధీర్,శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతార సాయికుమార్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో సురేష్, నరేష్, గణేష్, జాన్, భానుప్రసద్, జగదీశ్వర్, రవి, మరియు మైనుద్దిన్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివశంకర్, పార్టీ మండలాధ్యక్షులు గడ్డం భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ మల్లేశం , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. దేశ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కుల, మతాల అతీతంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకే ఓటేయాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

కర్ణాటక తరహ ఉచిత బస్సు ప్రయాణంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను చూసి.. మహిళలం దరూ హస్తం గుర్తుకే ఓటేసి పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్‌నే గెలిపించాలని పలువురు పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను గురించి ప్రజలకు వివరించారు.

# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు









నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ నుంచి సుమారు 3,000 మంది తరలివెళ్లారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

అలాగే బొల్లారం మున్సిపల్ పరిధికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు వంద వాహనాల్లో దాదాపు రెండు వేల మంది సీఎం సభకు బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంబించారు. పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాలమ్మ, జయమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు వి.యాది రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

**జిన్నారం :** జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, జిన్నారం సర్పంచ్ అంతి రెడ్డిగారి లావణ్య శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల నుంచి సీఎం సభకు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సరితా సురేందర్ గౌడ్, రేఖా కృష్ణ, ఖదీర్, చిట్ల సత్యనారాయణ, సుశాంతి నవనీత రెడ్డి, ఆంజనేయులు, ప్రశాంతి నరేందర్ తదితరులు ఉన్నారు.

**గుమ్మడిదల :** మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో స్థానిక నాయకులు ప్రజలను సమీకరించి డీలక్స్ బస్సుల్లో తరలించారు.



నవతెలంగాణ-ఝరాసంగం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా జహీరాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు జనం తరలి వెళ్లారు. మండల పరిధిలోని కంబాలపల్లి, ప్యారవరం, బొప్ప న్ పల్లి, వనం పల్లి, బర్దిపూర్, పొట్టిపల్లి, ఎల్గోయి, మెదపల్లి తదితర గ్రామాల నుండి జనం వాహనాల్లో తరలి వెళ్లారు. మాణిక్‌రావు నాయకత్వాన్ని బలపరిచేందుకు కంబాలపల్లి యువ నాయకులు విజయ్ పాటిల్ ఆధ్వర్యంలో యువకులు అధిక సంఖ్యలో సీఎం సభకు భారీగా తరలి వెళ్లారు.

## కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

ఎంపీపీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇమామ్ నగర్ మల్లేష్, మాదారం రాజు గౌడ్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఎస్పీ పార్టీ పటాన్చెరు నియోజకవర్గం అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా బిఎస్పి శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేతలు మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, రాళ్లకత్వ వినోద్, లత నారబోయిన శ్రీనివాస్,సుంకర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన పట్నం మాణిక్యం



**నవతెలంగాణ-సంగారెడ్డి**

జహీరాబాద్‌లో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వెళుండగా.. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

## హరీశ్‌రావుకు మద్దతుగా ప్రచారం



**నవతెలంగాణ-సిద్ధిపేట**

సిద్ధిపేటలోని 33వ వార్డ్‌లో బీఆరెస్ పార్టీ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్-అబ్దుల్ మొయిజ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. వార్డ్ ప్రజలకు సిద్ధిపేట అభివృద్ధిని వివరిస్తూ, కొత్త మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈవీఎం మిషిన్ లో 2వ నెంబర్ బటన్ పై ప్రెస్ చేసి ఓటు వేయాల్సిందిగా కోరారు. సిద్ధిపేట అభివృద్ధి లో అహర్నిశలు కృషి చేస్తున్న హరిశన్నకు భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలో మైనార్టీల అభివృద్ధి..**

బీఆర్ఎస్ పాలనలో మైనార్టీలు అభివృద్ధి చెందారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుల్తాన్ ఆరీఫ్ ఇక్బాల్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీలా అభివృద్ధి కోసం బీఆర్ఎస్ రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. గురుకుల మైనార్టీ పాఠశాలలను ఏర్పాటు చేసి మైనార్టీ విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నారని, సుమారు 2 వేల మంది మైనారిటీలకు ఓవర్సీస్ పథకం ద్వారా రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కేసీఆర్‌కు అండగా ఉన్నారన్నారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి హరీశ్‌రావును 1.50 లక్షల మెజార్టీతో గెలిపించడానికి మైనార్టీలు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సజ్జు, అఫ్రోస్ ఖాన్, ఇబ్బతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు



**నవతెలంగాణ-కల్హేర్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్‌రెడ్డి అన్నారు. కల్హేర్ మండలంలోని మిర్ఖాన్‌పేట, రాపర్తి గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన బీజేపీ మాజీ వార్డ్ మెంబర్ శివరాంపల్లి కిష్టయ్య, లొద్ద అంజయ్య, మేదరి అంజయ్య, కాంగ్రెస్ మాజీ వార్డు మెంబర్ మైబుసాబ్, యూసుఫ్ పటేల్, నీరుడు యోహాన్, చాకలి భూమయ్య, నీరుడి దేవయ్యలు బీఆర్ఎస్‌లో చేరారు. రాపర్తి గ్రామంలో బీజేపీ నుండి చిట్యాల రాములు, కల్హేర్ మండల బీజేపీ అధ్యక్షుడు సంతోష్‌తో పాటు 30 మంది బీజేపీ కార్యకర్తలు, కల్హేర్ గ్రామం నుంచి గాజుల అన్వర్, జులేఖ బేగం, రంజాన్ భాయ్ ఖాజావి యాదుళ్ళ, అఫ్రోస్ ఖాన్ వారి కుటుంబ సభ్యులు సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేఆరరు. అనంతరం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి మరోమారు కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమావత్ రాంసింగ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, ఎంపీపీ తనయులు జలెందర్, ఉప సర్పంచ్ లక్ష్మీ భూమయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కూలి బీమయ్య తదితరులు పాల్గొన్నారు,

## వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి జైలుశిక్ష

**నవతెలంగాణ-సంగారెడ్డి**

వరకట్న వేధింపుల కేసులో ఓ వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ సంగారెడలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు న్యాయమూర్తి షాలిని గురువారం తీర్పు వెల్లడించారు. పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డిలోని శాంతిపేటకు చెందిన ఆర్తికి, జోగిపేటకు చెందిన గణేష్‌కు 2011లో వివాహం జరిగింది. వివాహ సమయంలో 30 తులాల బంగారం, ఐదు లక్షల రూపాయల నగదు, లక్ష రూపాయల ఆడపడుచుల లాంఛనాలను ఇచ్చి ఆర్తి తల్లిదండ్రులు వివాహం జరిపించారు. అనంతరం కొన్ని రోజులకు అదనపు వరకట్నం మరో ఐదు లక్షలు తీసుకొని రమ్మని భర్త గణేష్, అత్త లక్ష్మి, మామ బిక్షపతి, ఆడపడుచులు పద్మ, ఆమె భర్త రామకృష్ణ, చిన్న ఆడపడుచు భర్త అయినా బోయిని శ్రీనివాస్‌లు వేధిస్తున్నారని సంగారెడ్డి టౌన్ పీఎస్‌లో ఆర్తి ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై పి.లక్ష్మారెడ్డి పరిశోధన చేసి ఛార్జ్ ఫైల్ చేశారు. ఈ నేపథ్యంలో గణేష్‌కు తాజాగా కోర్టు శిక్ష విధించింది.

# కాంగ్రెస్, బీజేపీ పాలనలో మైనార్టీలకు అన్యాయం

- తెలంగాణ గంగా యమున తహసిబ్‌ల కలయిక
- మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ విశేష కృషి
- ఎమ్మెల్యేగా సతీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ



**నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్**

కాంగ్రెస్, బిజెపి పార్టీలు మైనార్టీలకు చేసింది ఏమీ లేదని, కేసిఆర్ పాలన సర్వ మత సౌభ్రాతృత్వానికి నిదర్శనమని, మరొకసారి మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి మెహముద్ అలీ మైనార్టీలకు పిలుపునిచ్చారు. గురువారం హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి మెహముద్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు హుస్నాబాద్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ లు అందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ముస్లింల షాదీ ఖానా కోసం ఎమ్మెల్యే సతీష్ కుమార్ రెండు కోట్లు కేటాయించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, మైనార్టీలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపు, మైనారిటీ గురుకుల పాఠశాలలు, షాదీ ముబారక్, విదేశాలకు వెళ్లాలనుకునే మైనార్టీ విద్యార్థుల కోసం ఓవర్సీస్ పథకం, మైనారిటీ రిజర్వేషన్లు ద్వారా మైనారిటీలు అభివృద్ధి చెందుతున్నారని, కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ రెండు పర్యాయాలు వేలకోట్లతో అభివృద్ధి చేశాడనీ, మూడోసారి సతీష్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం సాధ్యం

- మంత్రి హరీశ్‌రావు
- ప్రజల్లో ఉండే వ్యక్తి చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని పిలుపు





**నవతెలంగాణ-సంగారెడ్డి**

మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. గత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఎన్నికలు వచ్చినప్పుడే నియోజకవర్గంలో కనిపిస్తాడని.. మిగతా సమయంలో హైదరాబాదులో ఉంటాడని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో చింతా ప్రభాకర్ ఓడిపోయినా.. నిత్యం ప్రజల్లో ఉన్నాడన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవ చేసిన వ్యక్తి చింతా ప్రభాకర్ అని కొనియాడారు. కాబట్టి ఈ ఎన్నికలో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చింతా ప్రభాకర్‌ను గెలిపిస్తే.. సంగారెడ్డి, సదాశి వపేటలో షాదీ ఖానా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చా రు. ఇమామ్‌లకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు కల్పిస్తామన్నారు. మదరాసాలలో మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాన్ని అమలు చేస్తామన్నారు. ముస్లిం సంఘాలకు భవనాలకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతుంది బీఆర్ఎస్ ప్రభుత్వం అని కారు గుర్తుకు ఓటు వేసి చిం తా ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ , పట్నం మాణిక్యం, రాజేందర్, ముస్లిం మైనార్టీ నాయ`కులు ఎంఏ హకీం, రషీద్, ముఖీమ్ సంగారెడ్డి మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంజద్, కౌన్సిలర్స్, షేక్ సాబీర్, సమీ, బీరయ్య యాదవ్, డాక్టర్ శ్రీహరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి..



**నవతెలంగాణ-కంది**

మండమలోని ఎస్ఎస్ గార్డెన్‌లో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి హరీశ్‌రావు, గీత పారిశ్రామిక చైర్మెన్ పల్లె రవి గౌడ్, కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక జీవోలు తెచ్చి గౌడలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో.. మూతపడ్డ కల్లు దుకాణాలను తెరిపించామన్నారు. మద్యం అమ్మకాల్లో గౌడలకు 15శాతం యిచ్చిన ఘనత సీఎం కేసీఆ ర్‌కే దక్కుతుందన్నారు. గౌడ వృత్తి దారులకు అండగా నిలిచిన కేసీఆర్ వెంటే మీరందరూ ఉండాలని గౌడలకు సూచించారు. కారు గుర్తుకు ఓటేసి మూడోసారి కేసీఆర్‌నే సీఎంగా గెలిపించాన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, కంది ఆత్మ కమిటీ చైర్మెన్ క్రిష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపించాలి



**నవతెలంగాణ-నంగునూరు**

ఎస్సీ వర్గీకరణ వంద రోజుల్లో వర్గీకరణ అంటూ మోసం చేసిన బీజేపీకీ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు ఒక్క ఓటు కూడా వేయకుండా బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జి దేవులపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుంటే కాంగ్రెస్, బీజేపీ ఓట్ల కోసం మాదిగలను వాడుకొని మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఏమైంది చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మందకృష్ణ కలిసి రాష్ట్రంలో ఆడుతున్న నాటకం, మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే మాదిగల విశ్వరూప మహాసభ ప్రసంగంలో పార్లమెంట్‌లో బిల్లు పెడతానని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. బీజేపీ వర్గీకరణ చేయకపోగా దేశంలో దళితులపై దాడులు లైంగికదాడులకు పాల్పడుతున్నారన్నారు. మనువాద పార్టీ బీజేపీని ఎప్పటికీ నమ్మొద్దని కేంద్ర ప్రభుత్వం మాదిగలకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వర్గీకరణ అంశం కనుమరుగవుతుందని బీజేపీ వస్తే మాదిగలపై దాడులు అత్యాచారాలు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, దేవులపల్లి సిద్దయ్య, యువజన మండల అధ్యక్షులు కందికట్ల కిషన్, దేవులపల్లి కృష్ణ, నాగిళ్ల రవీందర్, రాంబాబు, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు

## లక్షా యాభై వేల నగదు సీజ్



**నవతెలంగాణ-కంది**

మండల కేంద్రంలోని ఆర్టీఏ కార్యాలయ సమీపంలో గురువారం భారీగా నగదు పట్టుబడింది. ఎలాంటి ఆధారాల్లేకుండా ఓ కారులో తీసుకెళ్తున్న లక్షా యాభై వేల రూపాయ ఎలను ఫ్లయింగ్ స్క్వాడ్ రాజేష్ అధ్వర్యంలో పట్టుకున్నారు. ఈ నగదు మొత్తాన్ని సీజ్ చేసినట్టు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తెలిపింది.

# నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**నవతెలంగాణ-కొండాపూర్**

ఎంపీటీసీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అలియాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం, శివ, ఆసం, ఫరీద్ గౌస్‌లు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించా రు. గడపగడపకు ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో మరోమారు చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో జగ్గారెడ్డిని గెలిపించాల న్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మహేందర్, గౌస్, యాదగిరి, ప్రసాద్, మంగమ్మ, శమము శోభ మల్లమ్మ కిష్టమ్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు సురక్షితం



నవతెలంగాణ-టేక్మాల్

కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు సురక్షితంగా ఉంటారని ఆందోల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష అన్నారు. గురువారం మండల పరిధిలోని పోల్వంచ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ, కాంగ్రెస్ చేపట్టబోయే 6 గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలంటే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉండాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ధరల పెరుగుదలను నియంత్రించలేని స్థితిలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మరమేష్, సీనియర్ నాయకులు పీజే విఠల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పులి రవి, కడుపు వెంకయ్య, బోయిని బేతయ్య, పులి లింగమయ్య, కంది రఘుపతి, లు ఉన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు



నవతెలంగాణ-కొల్చారం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని వరిగుంతం, సంగాయిపేట, పోతిరెడ్డిపల్లి, కొంగోడు గ్రామాలలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడచిన తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని, అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పాలనపై విరక్తితో ఉన్నారన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీతో పాటు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు రాష్ట్రంలో అమలు అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మండల శాఖ ఉపాధ్యక్షులు గోవర్ధన్, యువజన విభాగం మండల అధ్యక్షులు దర్దీ రాజు, వరిగుంతం సర్పంచ్ ఉమారాణి శ్రీకాంత్, కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ విజయ్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చన్నపల్లి శ్రీరాములు, బధ్యానాయక్, జోగిపేట విటల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి చేయూత



నవ తెలంగాణ-దౌల్తాబాద్

పేదరికంతో కుటుంబాన్ని పోషించడానికి రెక్కలు ముక్కలు చేసుకుంటూ రోజులు గడిపే నిరుపేద కుటుంబానికి ఆడపిల్ల వివాహం చేయడానికి నానా అవస్థలు పడుతున్నారని, అలాంటి నిరుపేద వధువు వివాహానికి చేయూతనందించి తన వంతు సహాయం చేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందు ప్రియాల్ గ్రామంలో నిరుపేద వధువు వేంపల్లి శిరీష వివాహానికి బియ్యం, పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన వేంపల్లి లక్ష్మి-భూపాల్ దంపతుల కూతురు శిరీష వివాహానికి 50 కిలోల బియ్యం, పెళ్లి కూతురికి పట్టు వస్త్రాలు అందజేయడం జరిగిందన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో కూతురు వివాహం చేయడానికి అనేక ఇబ్బందులు వారికి ఉన్న కొద్దిపాటి భూమిని కూడా అమ్మేసి కూతురు శిరీష వివాహం చేద్దామని, అలాంటి దిన పరిస్థితిలో ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ప్రస్తుత కాలంలో సాహసోపేతంగా మారిందన్నారు. నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి ఎస్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేంపల్లి కాంతమ్మ, రాజు, రమాదేవి, కల్పన, బాలమణి, రేణుక పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్‌లో వినూత్న ప్రచారం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ గెలుపు లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం వార్డులో ఇంటింటికి బీఆర్ఎస్ కారు గుర్తును చూపిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. అక్కడే ఇల్లు కడుతున్న ఓ వ్యక్తి దగ్గరికి వెళ్లి వారి ఇంటి పనుల్లో భాగస్వాములై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ లక్ష మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కదుల్ల ఎల్లేశం,శ్రీరాం మల్లేశం,కన్నాయదవ్,గుండు మల్లేశం, శ్రీరాం కృష్ణ, ఎల్ల మల్లేశం, బాబు, ఖాసీం, షరీఫ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలంగాణ ఫారెస్ట్ ఛైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. గురువారం ములుగు, మనోహరాబాద్, ఇతర మండలాల నుండి భారీ సంఖ్యలో పార్టీలో చేరినట్లు చెప్పారు. మండలంలోని బండ మైలారం గ్రామంలో సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి దాదాపు 50 మంది యువకులు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనిల్ మహేష్ నాగరాజు ,రమేష్ ,ఆనంద్, నర్సింలు ,కుమార్, దేవేందర్, మల్లేష్ హనుమంత్ ,రాజు తదితరులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రోహిత్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చలిమేటి నరేందర్ కుమారుని వివాహానికి మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆప్యాయతగా పలకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, టిపిసిసి సెక్రెటరీ సుప్రభాత రావు, మండల అధ్యక్షుడు మారుతి, యూత్ అధ్యక్షుడు వినోద్, రవీందర్ రెడ్డి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కాకి రాజయ్య ,పంజా బాబు, మహేష్ భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాల సందర్శన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతకపేట మార్కెటింగ్ సెంటర్‌ను గురువారం డీపీఎం విద్యాసాగర్, ఏపీఎం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్లలో ఏవైనా సమస్యలు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సీసీ తిరుపతి, వివో ఏ రైతులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకొస్తాం



నవ తెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 17 వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్‌కు చోటు లేదన్నారు. ప్రతి కార్యకర్త సీఎం కేసీఆర్ విజయానికి నడుం బిగిస్తున్నట్లు చెప్పారు

## వెన్నెముక బాధితుడికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని మొండిచింత కాలనికి చెందిన తుమ్మలపల్లి అనిల్ గత ఐదు సంవత్సరాల కింద కారు డ్రైవింగ్ చేస్తుండగా లారీ ఢీ కొట్టడంతో అతని వెన్నుముక దెబ్బ తగిలింది. ఛాతి భాగం నుంచి కింది వరకు స్పర్శ కోల్పోయాడు. చికిత్సకు డబ్బులు లేక పోవడంతో మంచానికే పరిమితమైన ఆ యువకుడి పరిస్థితిని తెలుసుకున్న ఆర్థిక చేయూత (గ్రూపు అధ్యక్షులు వట్టిపల్లి రమేష్ ఆధ్వర్యంలో గురువారం గ్రూప్ సభ్యులంతా కలిసి చికిత్స కోసం మానవతా దృక్పథంతో రూ.5,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఇప్పకాయల పవన్, ఐత శంకర్, భూమిగారి రాజేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ శివ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ ఆస్పత్రిలో "5 వ సారి" ఓ పాజిటివ్ రక్త దానం" చేసి మానవత్వం చాటుకున్నారు కానిస్టేబుల్" మైత్రి శివ కుమార్". రంగారెడ్డి జిల్లాకు చెందిన గర్భిణీ మహిళా డెలివరీ కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. ఆమెను పరీక్షించిన డాక్టర్ రక్తం తక్కువ ఉన్నందున రక్తం ఎక్కించాలన్నారు. కుటుంబ సభ్యులు రాజు , శ్యామ్ ప్రసాద్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణను సంప్రదించారు. బంగారు కృష్ణ వెంటనే సంగారెడ్డి టౌన్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ శివ కుమార్ కుమార్‌ను రక్త దానం చేయాలని కోరగా, శివ కుమార్ వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చి రక్త దానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శివ కుమార్ మాట్లాడుతూ రక్త దానం ప్రాణదానంతో సమానమన్నారు. గర్భిణి కుటుంబ సభ్యులు రాజు, శ్యామ్ ప్రసాద్ కానిస్టేబుల్ శివ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది విజయ్ పాల్గొన్నారు.

## కేసీఆర్ హీరో రేవంత్ రెడ్డి జీరో

బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కత్తి కార్తీకగౌడ్



నవతెలంగాణ దుబ్బాక/దుబ్బాక రూరల్

కేసీఆర్ హీరో రేవంత్ రెడ్డి జీరో, రేవంత్ రెడ్డివన్నీ బట్టెవాజ్ మాటలు, కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం ఆపార్టీ అధికారంలోకి రాదని బీఆర్ఎస్ మహిళ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ లోబీసీ ,ఎస్సీ, ఎస్టీ లకు గౌరవం లేదు.ఆ పార్టీ లో మహిళలకు చోటు లేదుకానీ ఆడబిడ్డలకు అన్యాయం జరుగుతోందన్నారు.దుబ్బాక 2020 ఉపఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు రైతులకు రెండు ఎడ్లు ఒక నాగలి ఇస్తానని మోసం చేశాడు. ఆడ బిడ్డ పెళ్లిళ్లకు పుస్తే మట్టెలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. ఉప ఎన్నికల మ్యానిఫెస్టోలో దుబ్బాక ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కానీ ఈ సారి ఏ ముఖం పెట్టుకుని రఘునందన్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.చెప్పిన మాటలు నెరవేర్చిన ఘనత ఎవరైనా ఉన్నారా అంటే అది సీఎం కేసిఆరేనన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ ను సాధించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రపాలనలో తెలంగాణను కొట్లాడి తెచ్చిన ఘనత సీఎం కేసీఆరేదేనన్నారు. మూడో సారి హ్యాట్రిక్ సీఎం కేసీఆరే నని కత్తి కార్తీక గౌడ్ అన్నారు. ప్రభాకర్ రెడ్డి గెలిస్తే ఎక్కడ దుబ్బాక రూపు రేఖలు అభివృద్ధి జరుగుతుందోనే కుట్రలతో మెదక్ ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి నీ ప్రత్యర్థులు కత్తి తో దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయ మాటలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు.పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అంతా పట్టం కట్టాలన్నారు. లక్ష మెజార్టీతో దుబ్బాక ప్రజలు కొత్త ప్రభాకర్ రెడ్డి నీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసిఆర్ హీరో రేవంత్ రెడ్డి జీరో అని వారు ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆబ్బుల రాజ లింగం గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమ్ రెడ్డి, కౌన్సిలర్ ఆస యాదగిరి, పార్టీ నాయకులు ర్యాకం శ్రీరాములు, ఆస రాజశేఖర్ తదితరులు ఉన్నారు.